పూజలో పాల్గొన్న అయ్యప్ప మాలధారులు, భక్తులు

మెట్లపై జ్యోతులను వెలిగిస్తున్న అయ్యప్ప స్వాములు, పాల్గొన్న మేయర్ దంపతులు

కనుల పండువగా అయ్యప్ప పడిపూజ

- **భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు**
- **హాజరైన మేయర్ గుండు సుధారాణి**

కరీమాబాద్, డిసెంబర్ 10: స్వామియే శరణం అయ్యప్ప అంటూ స్వాములు చేసిన శరణు ఘోష మార్మోగింది. నాగమయ్య కుటీరం, అయ్యప్ప సేవా సమితి, అయ్యప్ప పరపతి సంఘం, హరిహరపుత్ర పరపతి సంఘం ఆధ్వర్యంలో ఉర్సులోని నాగేంద్రస్వామి ఆలయ సమీపంలోని కుటీరం వద్ద ఆదివారం అయ్యప్పస్వామి పడిపూజ కనులపండువగా జరిగింది. ఈ సందర్భంగా అయ్యప్పస్వామి విగ్రహానికి స్వాములు అభిషేకం చేశారు. అయ్యప్ప స్వాములు చేసిన భజనలు, కీర్తనలతో ఆ ప్రాంత మంతా భక్తిపారవశ్యంతో పులకించింది. మేయర్ గుండు సుధారాణి దంపతులు పాల్గొని పూజలు చేశారు. అనంతరం నిర్వాహకులు అన్నదానం చేశారు. కార్పొరేటర్లు గుండు చందన, రవి, నాయకులు పోశాల స్వామి, నాగమయ్యకుటీరం, అయ్యప్ప సేవా, అయ్యప్ప, హరిహరపుత్ర పరపతి సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

మార్మోగిన అయ్యప్ప నామస్మరణ

నర్సంపేట: పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో ప్రధాన అర్చకుడు వెంకటేశ్వరశర్మ నిర్వహణలో పడిపూజోత్సవాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ ఆధ్వర్యంలో పదునెట్టాంబడిపై పుష్పాలతో పూజలు చేశారు. అయ్యప్ప స్వామికి అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో దాతలు మస్కట్‌కు చెందిన శానగొండ పద్మజా కరుణాకర్, శింగిరికొండ వేణుగోపాల్, నవీన్‌కుమార్, సుజాత, సంహిత, స్థితిక్, వేముల శ్రీలత, సుధీర్, సీహెచ్ హరిత, రామ్మోహన్‌రావు, కోట సత్యవతి-శ్రీనివాస్, సుజనా, అజయ్‌కుమార్, శ్రావణి, రాజు, వీరమల్ల ఇందిర-బాబిరెడ్డి, మండల మమత, గౌరీశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

పడిపూజలో పాల్గొన్న భక్తులు

మంత్రికి పుష్పగుచ్ఛం అందిస్తున్న సర్పంచ్ రాజు

మంత్రి సురేఖను కలిసిన ఆత్మకూరు సర్పంచ్

ఆత్మకూరు, డిసెంబర్ 10: అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావును హైదరాబాద్‌లోని వారి నివాసంలో ఆదివారం ఆత్మకూరు సర్పంచ్ పర్వతగిరి రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి, శాలువా కప్పి సత్కారించారు. ఆత్మకూరు మండలంపై ప్రత్యేక దృష్టి సారించి, అభివృద్ధికి సహకరించాలని ఆయన మంత్రిని కోరారు. సురేఖను కలిసిన వారిలో మాదాసి శ్రీధర్ ఉన్నారు.

గీసుగొండలో శిలాఫలకం ధ్వంసం

గీసుగొండ, డిసెంబర్ 10: కాంగ్రెస్ నాయకులు గ్రామాన్ని అభివృద్ధి చేయాలే తప్ప విధ్వంసం సృష్టించడం మంచిది కాదని బీఆర్ఎస్ నాయకుడు కోటా ప్రమోద్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మండలకేంద్రంలోని ఎస్సీకాలనీలో అభివృద్ధి పనుల కోసం గతంలో నిర్మించిన శిలఫలాకాన్ని కాంగ్రెస్ నాయకులు ధ్వంసం చేశారని ఆరోపించారు. అధికారంలో ఉన్నప్పుడు ఇలాంటి పనులు చేస్తే ప్రజలు సహించరని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లో గొడవలు సృష్టించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. శిలాఫలకం ధ్వంసంపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

ధ్వంసమైన శిలాఫలకం

చెన్నారావుపేటలో నాలుగు చోట్ల దొంగతనం

36 గ్రాముల బంగారం, కిలో వెండి ఆభరణాలు, రూ. 45 వేల నగదు అపహరణ

చెన్నారావుపేట, డిసెంబర్ 10: నాలుగు చోట్ల దొంగతనం జరిగిన ఘటన మండలకేంద్రంలో శనివారం రాత్రి జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మండలకేంద్రానికి చెందిన బోగోజు రమేశ్ శనివారం సాయంత్రం గూడూరు మండలం పొనుగోడులోని తన బంధువుల ఇంటికి వెళ్లి ఆదివారం ఉదయం తిరిగి వచ్చాడు. ఈ క్రమంలో ఇంటి తాళం తీసి ఉన్నట్లు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. పోలీసులు చేరుకొని ఇంట్లో వేలిముద్రలు సేకరించి జాగిలంతో ఆనవాళ్లను గుర్తించే ప్రయత్నం చేశారు. రమేశ్ ఇంట్లో 16 గ్రాముల బంగారం, 600 గ్రాముల వెండి ఆభరణాలు అపహరణకు గురైనట్లు తెలిపారు. వీటి విలువ సుమారు రూ. 1.55 లక్షలు ఉంటుందని వెల్లడించారు. అలాగే, కాటి శ్రీనివాస్ ఇంట్లో 20 గ్రాముల బంగారం, 400 గ్రాముల వెండి, రూ. 45 వేల నగదును అపహరించారు. సూర విజయ్, హంస కుమారస్వామి ఇండ్లలోనూ దొంగతనాలు జరిగాయని, బాధితుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తోట మహేందర్ తెలిపారు.

ఇంట్లో ఆధారాలు సేకరిస్తున్న పోలీసులు

లక్ష్మీనర్సింహస్వామి ఆలయ అభివృద్ధికి కృషి

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

గీసుగొండ, డిసెంబర్ 10: కొమ్మాల శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొమ్మాల శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయంతోపాటు కోనాయిమాకుల పంచముఖ ఆంజనేయస్వామి ఆలయాల్లో ఆదివారం ఆయన కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రేవూరి మాట్లాడుతూ లక్ష్మీనర్సింహస్వామి ఆలయాన్ని సీడీఎఫ్ నిధులతో అభివృద్ధి చేస్తామన్నారు. స్వామివారిని తమ ఇలవేల్పుగా కొలుస్తామన్నారు. త్వరలోనే ఆలయ ప్రాంగణంలో దేవాదాయ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సమీక్షిస్తామన్నారు. ప్రభుత్వ సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ భీమగాని సౌజన్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్, ఎంపీటీసీ వాంకుడోత్ గోపాల్, నాయకులు చాడా కొమురారెడ్డి, దూల వెంకటేశ్వర్లు, భరత్, రమేశ్, బానోత్ రాఘవేంద్ర, రహీం, రాజు పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

గ్రామస్తులు పరిసరాల పరిశుభ్రత పాటించాలి

దామెర, డిసెంబర్ 10: పసరగొండలోని వార్డుల్లో ఆదివారం గ్రామ పంచాయతీ సిబ్బంది పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మేడిపల్లి సాంబయ్య మాట్లాడుతూ గ్రామస్తులు చెత్తను రోడ్లు, డైనేజీల్లో వేయొద్దని కోరారు. చెత్త వేస్తే రూ. 500 జరిమానా విధిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాల శుభ్రత పాటించాలని కోరారు. చెత్తను సిబ్బందికి అందించాలని సూచించారు.

గోదావరిలో స్నానం చేస్తున్న భక్తులు

కార్తీకం.. నమస్తుతే..

చివరి అదివారం తరలివచ్చిన భక్తులు

కాళేశ్వరం, డిసెంబర్10 : కార్తీక మాసాన్ని పురస్కరించుకుని కాళేశ్వరం ముక్తీశ్వరస్వామి ఆలయానికి అదివారం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వివిధ జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు వచ్చారు. భక్తులతో ఆలయం సందడిగా మారింది. గోదావరి పుష్కరఘాట్ వద్ద భక్తులు పుణ్యస్నానాలు చేశారు. గోదావరిలో భక్తులు దీపాలు వదిలి, సైకత లింగాలను పూజించారు. కార్తీక మాసం పౌర్ణమి రోజు రూ.10 లక్షల అదాయం వచ్చినట్లు ఆలయ ఈవో మహేశ్ తెలిపారు.

గోదావరిలో దీపాలు వదులుతున్న మహిళలు

ఆర్థిక సాయం అందజేస్తున్న మిత్రులు

మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం

కరీమాబాద్, డిసెంబర్ 10: ఇటీవల మరణించిన తమ మిత్రుడి కుటుంబానికి తోటి స్నేహితులు అండగా నిలిచారు. రంగశాయిపేటకు చెందిన బజ్జూరి మల్లేశం ఇటీవల మరణించాడు. ఆదివారం రంగశాయిపేట క్లోజ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అతడి కుటుంబానికి రూ. 20 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శేర్ల అనిల్‌కుమార్ మాట్లాడుతూ బాల్యమిత్రులందరం కలిసి ఒక సంస్థను ఏర్పాటు చేసుకొని, ఆపదలో ఉన్న మిత్రులకు తోచిన సాయం చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో శంకేశి కమలాకర్, బక్కి శ్రీధర్, నాగపురి శ్రీనాథ్, ఎలమకంటి రాంబాబు, దామెరకొండ నిరంజన్, దామెరకొండ సంతోష్, మునుకుంట్ల శ్యామ్, వెనెశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చిల్డ్రన్స్ క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్న ప్రసాద్

ఘనంగా చిల్డ్రన్స్ క్రిస్మస్ వేడుకలు

నల్లబెల్లి, డిసెంబర్ 10: మండలకేంద్రంలోని పరితోమా దేవాలయంలో ఆదివారం సంఘ కాపరి ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా చిల్డ్రన్స్ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. గ్రామంలోని చిన్నారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సంఘ కాపరి చిన్నారులతో కేక్ కట్ చేయించి ఆశీర్వదించారు. కార్యక్రమంలో సంఘ పాస్టేట్ కార్యదర్శి నాగెల్లి ప్రకాశ్, పొడేటి ప్రకాశం, పరికి త్యాగరాజు, కల్లెపెల్లి రఘువరన్, జన్ను రంజిత్, కనకం శ్రీకాంత్, సునీల్, వక్కల దిలీప్, కుక్కముడి సుమన్, మైత్రి కార్యదర్శి నాగెల్లి పావని, సువర్ణ, శ్రీలత, రజిని పాల్గొన్నారు.